జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

గురువారం 29-5-2025 పేజీలు : 6

**కరీంనగర్ :** ఇప్పటికే రాష్ట్రంలో ప్రవేశించిన నైరుతీ రుతుపవనాలతో జిల్లాలో మూడు, నాలుగు రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో వానాకాలం సాగుకు రైతన్నలు సన్నద్ధమవుతున్నారు. జిల్లా వ్యవసాయశాఖ ప్రణాళికను రూపొందించి ప్రభుత్వానికి పంపించింది. జిల్లాలో ఈ సీజన్‌లో 3,43,240 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని జిల్లా వ్యవసాయశాఖ అంచనా వేసింది. ప్రధాన పంట వరిని 2,76,500 ఎకరాల్లో, పత్తిని 48 వేల ఎకరాల్లో, మొక్కజొన్నను నాలుగు వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేసి అందుకు తగిన ఏర్పాట్లు చేసింది. వెయ్యి ఎకరాల్లో కంది, 200 ఎకరాల్లో పెసర, వెయ్యి ఎకరాల్లో మిర్చి, 150 ఎకరాల్లో వేరుశెనగ, 13,045 ఎకరాల్లో కూరగాయలు, ఇతర హార్టికల్చర్ సాగును చేస్తారని అంచనా వేశారు. 300 ఎకరాల్లో పొగాకు సాగు చేస్తారని భావిస్తున్నారు. 3,43,240 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేసే రైతన్నలు అధిక ఉత్పత్తి సాధించడానికి ఈ పంటల కోసం 43,254 మెట్రిక్ టన్నుల యూరియా, 26,957 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 7,730 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 6,945 మెట్రిక్ టన్నుల డీఏపీ వినియోగిస్తారని వ్యవసాయశాఖ అంచనా వేశారు. అందుకు అనుగుణంగా స్టాక్‌ను విడుదల చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. 69,125 క్వింటాళ్ల వరి విత్తనాలు, 320 క్వింటాళ్ల మొక్కజొన్న, 30 క్వింటాళ్ల కందులు, 16 క్వింటాళ్ల పెసర, 90 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనాలు, 88,162 ప్యాకెట్ల పత్తి విత్తనాలు అవసరమవుతాయని అంచనావేసింది. ఈ మేరకు వాటిని అందుబాటులో ఉంచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



# వానాకాలం సాగు ప్రణాళిక సిద్ధం

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు

## పూర్తి సహకారం

**సిరిసిల్ల కలెక్టరేట్, మే 28 :**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిసహకారం అందిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పురోగతి తదితర అంశాలపై ఆయా మండల ప్రత్యేక అధికారులతో కలెక్టరేట్‌లో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా రాష్ట్రంలో జిల్లా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో ప్రథమ స్థానంలో నిలవడంలో కృషిచేసిన అధికారులందరికీ కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఇండ్ల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వివిధ దశల్లో మొత్తం పది ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందని తెలిపారు. దానికి సంబంధించి ఆయాగ్రామాల కార్యదర్శులు, పట్టణాల్లో వార్డుఆఫీసర్లు తమ తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

### లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు

# పటిష్ట కార్యాచరణ అమలు

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**లబ్ధిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ**

**జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ**

**రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే-28:** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు.

మిగతా 2లో...

### ఇల్లు లేని పేదవాడు

# ఉండకూడదు

- పేదవాడికి ఇళ్లు కట్టించిన చరిత్ర ఆనాడు..
- ఈనాడు కాంగ్రెస్ పార్టీదే
- కొడిమ్యాల మండలంలో 41 కోట్ల రైతు రుణమాఫీ
- 15నెలల కాలంలో 56వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

6



### లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు

# పటిష్ట కార్యాచరణ అమలు

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ**

**జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ**

**రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం**







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే-28:** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువత ను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని, ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికాసం లబ్దిదారులకు ప్రెసిడెంట్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్ల తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు జరగాలని ఆర్థిక జిల్లా కలెక్టర్లు యూనిట్ గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో వయబుల్ కావాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో కల్తీ ఆహార తయారీ కేంద్రం సీజ్



**జమ్మికుంట, మే 28 ( ప్రజాజ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో కల్తీ ఆహార కేంద్రాన్ని సీజ్ చేసిన మున్సిపాలిటీ అధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకు సీజ్ చేశారు.. మూడు రోజుల క్రితం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేయగా తినుబండారాల తయారీలో నాసిక నాణ్యత లేని పదార్థాలు ఉపయోగిస్తున్నారని కలెక్టర్ కి తెలియజేయడంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, కల్తీ ఆహార కేంద్రాన్ని వెంటనే సీజ్ చేయాలి అని మున్సిపాలిటీ కమిషనర్ కు తెలియజేయగా మున్సిపల్ సిబ్బంది పంపించి తినుబండారాలు తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించి అందులో ఉత్పత్తి కి ఉపయోగించే యంత్రాలని ఇతర మూడి సరుకు, బూజు పట్టిన చెకోడీలు మైసూర్ పాక్ లో లడ్డూలు ఇతర తినుబండారాలు మున్సిపాలిటీ సిబ్బంది ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లి మున్సిపల్ కార్యాలయం డంపు చేశారు. పై అధికారుల ఆదేశాలు వచ్చేవరకు ఇలాంటి ఉత్పత్తులను చేయడానికి వీలులేదని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఎవరైనా నాణ్యతలేని ఉత్పత్తులు చేస్తూ ప్రజలను మోసం చేస్తూ అమ్మకాలకు పాల్పడినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## ఖనిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**గోదావరిఖని , మే 28 (ప్రజాజ్యోతి)**



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ 16వ జయంతి వేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక గాంధీ నగర్ లోని టిఎన్టియుసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సినీ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సినీ పరిశ్రమకు ఉమ్మడి రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు.ఎన్టీఆర్ లేని లోటు తీర్చలేమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సల్ల రవీందర్, గుండబోయిన ఓదెలు, పెగడపల్లి రాజనర్సు,చిటికెల రాజలింగ్,కామెరా రాజబాబు,సుందిళ్ళ స్వామి,వెంకటి పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి బోరు మోటర్ అందించిన వొడితల ప్రణవ్

**ప్రణవ్ కి ధన్యవాదాలు తెలిపిన హనుమాన్ భక్తులు**

**జమ్మికుంట, మే29( ప్రజాజ్యోతి):**



ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చడంలో తనకు తానే సాటి అని మరోసారి నిరూపించారు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వొడితల ప్రణవ్..జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామంలోని శ్రీ భక్తఆంజనేయ స్వామి దేవాలయానికి గత రెండు వారాల క్రితం దర్శనానికి వచ్చిన వొడితల ప్రణవ్ ని భక్తులు కలిసి ఆలయంలో బోరు మోటర్ రిపేర్ కు వచ్చి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బంది ఏర్పడుతుందని ఎలాగైనా బోరు మోటర్ ఆలయానికి అందజేయాలని కోరగా బుధవారం 30 వేల విలువచేసే బోరు మోటర్ ని జగ్గయ్యపల్లి భక్తులకు అందజేశారు.. దీంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేసి అడగగానే బోర్ మోటార్ అందించిన వొడితల ప్రణవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయినేని రాజేశ్వర్ రావు,గ్రామ శాఖ అధ్యక్షుడు బాపురావ్,ఆలయ కమిటీ చైర్మన్ దుగ్గినాల రవీందర్,గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్ రావు,వైస్ చైర్మన్ తూముల తిరుపతి రావు,కోశాధికారి రాజు,సభ్యులు పొనగంటి రాజేశ్వర్ రావు,ఆవిరినేని రవీందర్ రావు,నాయినేని రాజేశ్వర్ రావు,కంకట రాజశేఖర్,ముక్కిడి మహేందర్,గుజ్జ కిరణ్ రావు, వెంగల్ రావు,రాజేశ్వర్ రావు,లింగంపల్లి రాజు,గాజ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు అందుబాటులో జీలుగా విత్తనాలు

**దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు**



**ఇల్లందకుంట, మే29 ( ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండల పరిధిలోని రైతులు సబ్సిడీపై జీలగ విత్తనాలను కొనుగోలు చేయాలని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు కోరారు.. బుధవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరి పొలం నాటు వేసే ముందు జీలుగా విత్తనాలని చల్లుకొని పెరిగిన తరువాత దుక్కిలో దున్ని నాటు వేసినట్లయితే వరిలో అధిక దిగుబడును పొందవచ్చునని తెలిపారు.. జీలుగు విత్తనాలు అవసరం ఉన్న రైతులు భూమి పట్టా పాస్బుక్ ఆధార్ కార్డు జిరాక్స్ లతో సమీప వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసినట్లయితే 30 కిలోల జీలుగు విత్తనాల బస్తా 50% సబ్సిడీపై 2150కి అందిస్తున్నారని తెలిపారు.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసి కొని అధిక దిగుబడులు పొందాలని సూచించారు.

# డీఈవో జనార్ధన్ రావు సరెండర్ హర్షణీయం




**కరీంనగర్ బ్యూరో, మే 28, (ప్రజాజ్యోతి)**
జిల్లా కలెక్టర్ చర్యను స్వాగతించిన డీటీఎఫ్ జిల్లా శాఖ జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రావు అశ్లీల జుగుప్సాకరమైన భాషతో జిల్లా ఉపాధ్యాయ లోకాన్ని వేదనకు గురి చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని డీఈవోను రాష్ట్ర విద్యాశాఖకు సరెండర్ చేయడం హర్షణీయం . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తీసుకున్న చర్యను డీటీఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ స్వాగతిస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తోంది. బుధవారం డీటీఎఫ్ జిల్లా శాఖ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ డీఈవో గత ఐదు సంవత్సరాలుగా తన అవగాహనలేమి,మూర?పు చర్యలు, పాలనా వైఫల్యాలతో మొత్తం విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించడమే కాక ఉపాధ్యాయులను తన భాష ద్వారా మిక్కిలి మానసిక క్షోభకు గురి చేసిందని. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తన స్వీయ మానసిక ధోరణితో ఇష్టారాజ్యంగా కార్యాలయాన్ని నిర్వహించారన్నారు.సున్నితమైన విద్యా రంగ నిర్వహణ , పర్యవేక్షణ పద్ధతులను కాలరాచి , అసంబద్ధ, అప్రజాస్వామిక భాషను వాడుతూ విద్యార్థులను , ఉపాధ్యాయులను ప్రశ్నల రూపంలో వేధించడం జరిగేదన్నారు. వందలాది మంది ఉపాధ్యాయులున్న వృత్యంతర శిక్షణ ముగింపు సమావేశంలో పుష్ప సినిమాలోని డైలాగును ఉటంకిస్తూ " నాక ఫీలింగ్స్ వస్తున్నాయి మీకు వస్తున్నాయా " అని , మగవారికి వంట రావాలని, విద్యార్థులకు నేర్పాలని లేనిచో పెళ్ళాలు లేచి పోతారని అసందర్భ వ్యాఖ్యలు చేయడం గర్హనీయం.జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలోకి రావాలంటే చెప్పులు విడిచి రావాలనే భూస్వామ్య మనస్తత్వపు విధానాన్ని అమలు చేసారన్నారు. ఇలాంటి డీఈవో వైఖరిపై మొదటి నుండి డీటీఫ్ అనేక ఉద్యమాలు, ధర్నాలు నిర్వహించిందని. పై అధికారులకు ఫిర్యాదు చేసి రెండు సార్లు విచారణ కూడా జరిపించింది. చర్యలు గైకొనాల్సి ఉందని. ఈ డీఈవో పై చర్యల్లో భాగంగా తక్షణమే సస్పెండ్ చేయాలని, భవిష్యత్తులో ఏ జిల్లాకు కూడా డీఈవోగా నియమాకం చేయరాదని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రాంమోహన్ , రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి , జిల్లా కార్యదర్శి రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి ఆడిట్ కమిటీ కన్వీనర్ శంకర్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే -28:**
జిల్లాలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు మే 22 తేదీన ప్రారంభమై మే 28 తో పరీక్షలు ముగిసాయని, జిల్లా వ్యాప్తంగా 13 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరిగాయని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, పోలీస్, వైద్య, ఆరోగ్య, పాఠశాల విద్య శాఖ అధికారులు, సిబ్బందికి, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి,పోచమ్మ బోనాలు



**వీణవంక మే 28:(ప్రజాజ్యోతి)**
వీణవంక మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లి పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ముదిరాజ్ లు బోనాలు ఎత్తుకొని దేవాలయానికి తీసుకురావడం జరిగింది. అనంతరం ఉత్సవాలతో నృత్యాలు చేస్తూ,మహిళల మంగళహారతులు నడుమ, టెంకాయలు కొడుతూ,గ్రామ పురవీధుల గుండా భారీ ర్యాలీగా కన్నుల పండుగ గా జరుపుకున్నారు.ఉత్సవాల్లో కుల పెద్దలు,కుల బాంధవులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు

**- వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొనండి**

**- జీఎం నాగేశ్వరరావు**

**రామగిరి, మే 28 (ప్రజాజ్యోతి):**
జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు బుధవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సభా ప్రాంగణం, స్టాల్స్, అమర వీరుల స్మారక స్థూపం వద్ద ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని తెలంగాణ గర్వంగా నిలిచే ఈ దినోత్సవ వేడుకను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "తెలంగాణ సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరుల్ని స్మరించుకోవాలి. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర అవసరం. అందుకే మనందరం ఈ వేడుకల్లో భాగస్వాములమవుదాం" అని జీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి. శేఖర్ బాబు, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, ఎలక్ట్రికల్ డివైఎస్ఇ సంజీవ్ కుమార్, అధికారులు సునీల్ ప్రసాద్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆవిర్భావ వేడుకలు వేడుకలు వైభవంగా నిర్వహించాలి

**సింగరేణి ఆర్జీ1 జియం లలిత్ కుమార్**

**గోదావరిఖని , మే 28 (ప్రజా జ్యోతి)**
గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆర్జీ1 జియం లలిత్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.బుధవారం స్థానిక జీఎం కార్యలయం లో అధికారులతో జీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఆర్జీ-1 ఏరియాలో నిర్వహించనున్న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు.అన్ని గనులు,డిపార్ట్ మెంట్ల ఉన్నతాధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,పలు సాంస్కృతిక కార్యక్రమాలు,వివిధ రకాల రుచికరమైన స్టాళ్ళను ఏర్పాటు చేస్తున్నామని,సాయంత్రం 5గంటల 30 నిముషాల నుండి కార్యక్రమం ప్రారంభంకానున్నట్లు, ఉద్యోగులు,సూపర్ వైజర్లు,యూనియన్ ప్రతినిధులు,అధి కారులు,వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఉదయం జీఎం కార్యలయం లో పతాక ఆవిష్కరణ,జీఎం కార్యాలయం నుండి తెలంగాణా రన్,జూన్ 2 న అన్ని గనులు,విభాగాల్లో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని,గనులను,కార్యాలయాలను మామిడి తోరణాలతో, కొబ్బరి,అరటి ఆకులు,రంగు రంగుల కాగితాలతో అలంకరించాల న్నారు. ఇందుకోసం సంబందించిన అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందిగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్,డిజియం పర్సనల్ కిరణ్ బాబు,ఏజీఎం ఐఈడి ఆంజనేయులు,ఏజీఎం ఎక్స్ ప్లోరేషన్ శివనారాయణ,ఏజెంట్లు చిలక శ్రీనివాస్,రమేష్,ఎన్విరాన్ మెంట్ ఆంజనేయ ప్రసాద్, డిజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్,డిజియం సివిల్ వరప్రసాద్,ధన లక్ష్మి బాయి,డిజియం ఫారెస్ట్ కర్ణ,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఐటి మేనేజర్ రాజేష్,మేనేజర్లు డినిల్ కుమార్,రమేష్ కుమార్,సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్,హనుమంత రావు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల కోసం

# రోడ్డు ఎక్కిన మహిళలు

**పోలీసుల రాకతో సర్దుమనిగిన గొడవ**

**జమ్మికుంట, మే28( ప్రజాజ్యోతి ):**
ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు లో అవకతవకలు జరిగాయని జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో మహిళలు రోడ్డుపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అర్హులైన నిరుపేదలకు కాకుండా ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఇష్టానుసారంగా తమ బంధుమిత్రులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించారు. అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో నిర్లక్ష్యం వహించారని,అర్హులకు ఇండ్లు రాలేదని ఆర్థికంగా ఉన్నవారికి వచ్చాయని అధికారులను నిలదీసి అడిగితే మాకు సంబంధం లేదని ఇందిరమ్మ కమిటీ ఇచ్చిన లిస్టు ని మేము పరిశీలన చేసి ఇస్తున్నామని ఏదైనా అడగదలచుకుంటే ఇందిరమ్మ కమిటీ సభ్యులని అడగాలని తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మడిపల్లి బస్టాండ్ కూడలిలో ధర్నా చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు బడి పిల్లలకి వచ్చి బాధితులతో మాట్లాడి తమకు న్యాయం జరిగే విధంగా అధికా రులతో మాట్లాడతామని సర్ది చెప్పడంతో ధర్నా విరమించుకొని తిరిగి వెళ్లారు.



# యూరియా తక్కువగా వాడండి - సాగు ఖర్చుని తగ్గించండి

**రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ సహాయ సంచాలకులు రామ రావు.**

**కోనరావుపేట:మే.28(ప్రజా జ్యోతి)**
రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, కొనరావుపేట వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని ఈ రోజు కొనరావుపేట మండలము మామిడిపల్లి గ్రామంలో ఆదర్శ సొసైటీ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా రైతులను వచ్చే వానకాలం సాగుకు సమాయత్తం చేసే అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులందరూ యూరియాను తక్కువగా వాడటం వలన చీడ పీడలు తగ్గే అవకాశం ఉంటుంది, తద్వార పంట సాగు ఖర్చుని తగ్గించుకోవచ్చు. అలాగే పంట మార్పిడి పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ సహా సంచాలకులు, వేములవాడ డివిజన్ శ్రీ. రామరావు మాట్లాడుతూ రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి మరియు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. అలాగే రాబోవు 10 రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు మరియు రావేప్ విద్యార్థినులు ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్యంగా ఆరు సూత్రాలైన తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి-నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరచండి-కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండిబిభావి తరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి-సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండిబి పర్యావరణాన్ని





కాపాడండి అనే అంశాలను రైతులకు వివరంగా తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అలాగే పైన తెలిపిన ఆరు అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అలాగే మండల వ్యవసాయ అధికారి శ్రీ. సందీప్ గారు ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలుపుతూ, రైతులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వేములవాడ డివిజన్ వ్యవసాయ సహా సంచాలకులు శ్రీ. రామారావు మరియు జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డా. ఏం. రాజేంద్ర ప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీ.సందీప్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీమతి. స్రవంతి, సహజ, పద్మ, , శ్రీ. రమేష్ మరియు రావేప్ విద్యార్థినులు మరియు ఆదర్శ సొసైటీ చైర్మన్ శ్రీ. కిషన్ రెడ్డి, శ్రీరామ సొసైటీ చైర్మన్ శ్రీ. రాంప్రసాద్ మరియు మాజీ సర్పంచ్ నర్సయ్య, ఉపసర్పంచ్ రామిరెడ్డి మరియు ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే 28:**
ఉద్యమకారులు జీవితాలను త్యాగం చేస్తేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తమ జీవితాలను తాగం చేసిన తెలంగాణ ఉద్యమకారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ రాక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తమ జీవితాలను త్యాగం చేశామని రాష్ట్ర వస్తే తమ బతుకులు మారుతాయి అని ఎన్నడు వెనుతిరిగి చూడకుండా ఉద్యమాన్ని తమ ఊపిరిగా బతకామని కెసిఆర్ నాయకత్వంలో తమ బతుకులు మారుతాయి అనుకుంటే ముఖ్యమంత్రి అయిన తర్వాత తమను మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ఉద్యమకారులమంతా కాంగ్రెస్ వెంట ఉన్నామని పార్టీ గెలుపు కృషి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమన ఆదుకోవాలని జూన్ రెండున స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని కోరారు.ఏడు సంవత్సరాలగా తెలంగాణ ఉద్యమకారులను ఫోరం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్రంలోని ఉద్యమకారులను అంతా ఏకం చేసి ఐక్యతతో ముందుకు సాగుతున్నామని భవిష్యత్తులో కూడా తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం , సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పనిచేస్తుందని అన్నారు ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపల్లి శాసనసభలు చింతకుంట విజయ రమణారావు రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ,ఎంపీ వంశీకృష్ణ గార్ల నాయకత్వంలో ఈ ప్రాంత ఉద్యమకారులు అందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు పార్టీలో , ప్రభుత్వ పథకాలలోఉద్యమకారులకు ప్రాధాన్యతఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తొరగా అమలు చేయాలని కోరారు సభకు హాజరైన 300 మంది ఉద్యమకారులకు ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, గోపగని సారయ్య గౌడ్, నల్ల మనోహర్ రెడ్డి,నూనె రాజేశం,జ్యోతి, చంద్రకళ,సురేందర్ రెడ్డి, భాస్కర్, సదాశివ, రాజీరెడ్డి, రాజు,కృష్ణ,సదయ్య పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై జీలుగా విత్తనాలు

**పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తప్పనిసరి**

**మండల వ్యవసాయ అధికారి సూర్య నారాయణ**

**ఇల్లందకుంట,మే28( ప్రజాజ్యోతి):**



రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్టె జీలుగ గింజలు అంది స్తున్నామని మండల వ్యవసాయ అధికారి సూర్య నారాయణ తెలిపారు.. వరి సాగులో అధిక దిగుబడి సాధించడానికి చౌడు తగ్గి సేంద్రీయ కర్బనం పెరుగుదలకు పచ్చి రొట్టె విత్తనాలు ఉపయోగపడతాయని తెలిపారు.. జీలుగా విత్తనాల అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకురావాలని మీ సమీప వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద టోకెన్ రాయించుకుని 50% రాయితీతో 30కిలోల విత్తనం బస్తా 2150 చెల్లించి డీసీఎంఎస్ గోదాం సిరిసేడు, ఇల్లందకుంట లో పొందవచ్చునని తెలిపారు. 30 కిలోల జీలగ విత్తనం రెండున్నర ఎకరాలకి సరిపోతుందని జీలుగా వేపుగా పెరిగిన తర్వాత పొలంలో దున్ని నాటు మురిగిన తరువాత వరి నాటు వేసుకున్నట్లయితే అధిక దిగుబడిని సాధించవచ్చని రైతులకు తెలిపారు.. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిరిసేడు వ్యవసాయ విస్తరణ అధికారి మమత, బూజునూరు వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, డీసీఎంఎస్ డీలర్స్ గన్ను శ్రీకాంత్, గన్ను నితిన్, రైతులు పాల్గొన్నారు..

# “ప్రజాజ్యోతి” వార్త కథనానికి స్పందన

**కరీంనగర్ రూరల్,మే 28 ,ప్రజాజ్యోతి:**



కరీంనగర్ నగర పరిధిలోని దుర్షేడ్ శ్మశాన వాటికకు గ్రహణం పట్టింది అనే అంశంపై “ప్రజాజ్యోతి” న్యూస్ పేపర్ లో మంగళవారం వచ్చిన “దుర్షేడ్ శ్మశాన వాటికకు గ్రహణం”అనే శీర్షికన వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు,స్మశానవాటికలో సౌకర్యాలు లేక దహన సంస్కారాలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వార్త రావడంతో బుధవారం అధికారులు దుర్షేడ్ శ్మశాన వాటికను సందర్శించారు,శానిటేషన్ స్పెషల్ ఆఫీసర్ వెటర్నరీ డాక్టర్ దుర్గాప్రసాద్ రెడ్డి,వార్డ్ ఆఫీసర్ మణిదీప్ స్మశాన వాటికను,డ్రైనేజీలు పరిశీలించి స్మశాన వాటికలో గడ్డిని తొలగించారు,పైప్ లైన్ లో డామేజ్,విద్యుత్ దీపాల గురించి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి రిపేరు చేయిస్తామని హామీ ఇచ్చారు,ఈ సందర్భంగా దుర్షేడ్ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజాజ్యోతి పత్రిక ఇలానే ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాయాలని అన్నారు .

# ఇందిరమ్మ ఇల్లు త్వరగా నిర్మించుకోవాలి

**హౌసింగ్ ఏఈ సాయి ప్రసన్న**

**కొనరావుపేట: మే.28(ప్రజా జ్యోతి)**





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పునాది పడింది మండలంలోని పల్లిమక్త ధర్మారం గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉచిత మెడికల్ క్యాంపు..

**మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కేశన్ పల్లి లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు**



**ముత్తారం మే ,28 (ప్రజాజ్యోతి)** మండలంలోని కేశనపల్లి గ్రామంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కరీంనగర్ లోని సన్ రైస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్యాంపును జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ ఉచిత మెడికల్ క్యాంపులో కేశనపల్లి గ్రామస్తులు 500కు పైగా ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ కుమార్,గ్రామ యూత్ అధ్యక్షులు నవీన్,సన్ రైస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రక్షిత,క్యాంప్ మేనేజర్ రాజేందర్, కోఆర్డినేటర్ సతీష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి మరియు సన్రైజ్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## పశువుల అక్రమ రవాణా నివారణకు అప్రమత్తంగా ఉండాలి

**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**ఆర్నకొండ చెక్ పోస్ట్ తనిఖీ**

**చొప్పదండి, మే 28( ప్రజా జ్యోతి):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ బుధవారం చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్నకొండ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ చెక్ పోస్ట్ ను అక్రమ పశువుల రవాణా నివారణకు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గూడ్స్ వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమంగా పశువుల రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. విధులను నిర్వర్తించేటప్పుడు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, చొప్పదండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్, ప్రొబేషనరీ ఎస్సై మనీషా తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన పంజాల శ్రీనివాస్

**కరీంనగర్ బ్యూరో, మే 28, (ప్రజాజ్యోతి)**



భారత కమ్యూనిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా 23వ మహాసభలు రెండు రోజులపాటు నగరంలోని లక్ష్మీ నగర్ లో గల మధు గార్డెన్ లో జరిగాయి.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరయ్యారు.జిల్లా మహాసభలో నూతన కార్యవర్గం కౌన్సిల్ ఎన్నిక జరిగింది. 14 మందితో కార్యవర్గం 35 మందితో కౌన్సిల్, ఐదుగురు క్యాండిడేట్ సభ్యులు నలుగురు ఆహ్వానితులను మహాసభలో ఎన్నుకోవడం జరిగిందని, నూతన జిల్లా కార్యదర్శిగా పంజాల శ్రీనివాస్ ఎన్నికైనట్లు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ ప్రకటించారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,తాజా మాజీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తెలిపారు.

## 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ

# స్థానిక సంస్థలు ఎన్నికలు జరపాలి

**బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**



కరీంనగర్ బ్యూరో, మే 28, (ప్రజాజ్యోతి) వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు జరపాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుంది 42% బీసీల రిజర్వేషన్లు పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఒక్కోసారి ఒక్కో రకమైన ప్రచారం చేస్తున్నారు ఒకసారి 42% రిజర్వేషన్లు పెంచుతున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇంకోసారి పార్టీ పరంగా 42% టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేస్తున్నారు.పార్టీ పరంగా టికెట్లు వద్దు,ఆ బిక్షం మాకు వద్దు హక్కు కావాలి హక్కు ఉంటే అన్ని పార్టీలు టికెట్లు ఇస్తారు. పార్టీ పరంగా ఇస్తే అన్యాయం జరుగుతుంది. ఒక్కొక్క పార్టీ ఒక్కొక్క చోట ఇస్తే అగ్రకులాల డబ్బులతో బీసీలు పోటీ పడలేరు.ముక్తకంఠంతో బీసీలందరూ కోరేది ఒకటే 42% బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేసిన తర్వాతే ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.వాస్తవంగా దాదాపు 12 నెల క్రితం చేయవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లు విషయం పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇది పరిష్కారం కాకుండా రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్లడం న్యాయం కాదు ప్రతిపక్ష పార్టీలు బీసీ రిజర్వేషన్లు విషయంలో తమ వైఖరి ప్రకటించాలని కోరుతున్నాం. బీసీ రిజర్వేషన్లు 20 శాతం నుంచి 42 శాతం అసెంబ్లీలో చట్టం చేశారు.కానీ,దీని ప్రకారం ఇంతవరకు ప్రభుత్వం జీవో జారీ కాలేదు. అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత కేంద్రము పంపుతామని ప్రకటనలు వెలువడ్డాయి కానీ ఇంతవరకు దాని అతి గతి తెలియడం లేదు. వాస్తవంగా రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చేస్తున్నారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంది 73,74 వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243%ు%6 ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారమిచ్చింది. దీని ప్రకారం అసెంబ్లీలో చట్టం చేశారు దీని ప్రకారం జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల కేసును గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నాయి అసెంబ్లీలో చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ కేసులో 50 శాతం సీలింగ్ ఎత్తేసింది. ఇప్పుడు అన్ని కోణాలలో చూస్తే గెలిచే అవకాశం ఉంది. చట్టపరమైన ,న్యాయపరమైన,రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది.వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని జీవో తీసి ఎన్నికల జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందించాలి

**- జూన్ 7న కలెక్టరేట్ ముందు ధర్నా - పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్**



**జమ్మికుంట, మే29( ప్రజాజ్యోతి):** ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, ప్రతి పాఠశాలలో 25% ఉచిత విద్యను పేద విద్యార్థులకు అందించాలని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు.. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంగిడి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు లాభాల వేటలో అక్రమ అడ్మిషన్లు చేస్తూ నియంత్రణ లేని ఫీజుల భారాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల పై మోపుతూ బహిరంగంగా మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై విద్యాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని , విద్యా రంగం పై ప్రభుత్వ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని అన్నారు... విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయాలని కోరారు.. ప్రైవేటు విద్యా వ్యవస్థ యాజమాన్యాలు పెట్టుబడులతో ప్రభుత్వాలను శాసించే స్థాయికి ఎదిగాయని, ప్రభుత్వ విద్య అంటే పేదలు, కింది కులాల వారు మాత్రమే చదువుకోవాలనే పరిస్థితికి నెట్టివేయబడిందని వారు అన్నారు. అందరికీ విద్య, సమానమైన,నాణ్యమైన విద్యను అందించాలని నినదిస్తూ గద్దెను ఎక్కిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.. నర్సరీ నుండే లక్షలలో ఫీజుల మోత మోగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తే ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న విధంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టి పేదలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జమ్మికుంట మండలం నూతన పి డి ఎస్ యు కమిటీ వేయడం జరిగింది జమ్మికుంట పిడిఎస్యు మండల అధ్యక్షులుగా తాళ్ల పెల్లి అంజి, మండల ప్రధాన కార్యదర్శిగా తమ్మ అరవింద్, ఉపాధ్యక్షులుగా అంబాల ప్రసన్న కుమార్, మానంపల్లి అభిషేక్, సహాయ కార్యదర్శులుగా పెల్లబోయిన చందు, తాళ్లపల్లి అభినయ్, కోశాధికారిగా సింగిరెడ్డి సహచన్ రెడ్డి, కమిటీ సభ్యులుగా బండారి రిషి క్ , రావుల విగ్నేష్ , గాడే అరుణ్, నందకిషోర్ 11 మందితో నిర్మాణ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు..

# ఇల్లు లేని పేదవాడు ఉండకూడదు

**పేదవాడికి ఇల్లు కట్టించిన చరిత్ర ఆనాడు..ఈనాడు కాంగ్రెస్ పార్టీదే**

**కొడిమ్యాల మండలంలో 41 కోట్ల రైతు రుణమాఫీ**

**15నెలల కాలంలో 56వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





**కొడిమ్యాల,మే 28,(ప్రజాజ్యోతి):** ఇల్లు లేని పేదవాడు ఉండకూడదని,పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక స్వంత ఇంటి నిర్మాణమని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తన భుజాలపైన వేసుకుని ముందుకెళుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడికి ఇల్లు నిర్మించి ఇచ్చిన ఘనత ఆనాడు..ఈనాడు కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు.2014 నుండి 2023 వరకు పది సంవత్సరాల కాలంలో ఒక్క ఇంటి నిర్మాణం కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టలేదని తమ ప్రభుత్వం ఏర్పడిన ఈ సంవత్సరము కాలంలో మండలంలో 500 ఇల్లు నిర్మించుకోబోతున్నామని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆర్థిక భారం ఉన్నప్పటికీ పేదవాడికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 21 వేల కోట్లతో ఎనబై శాతం రుణమాఫీ చేశామని,కొడిమ్యాల మండలంలో గత ప్రభుత్వం 2588 మంది రైతులకు కేవలం 14 కోట్లు రుణమాఫీ చేయగా,తమ ప్రభుత్వం 4867 మంది రైతులకు 41 కోట్ల రైతు రుణమాఫీ చేసిందని తెలిపారు.ఈ విషయంపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని పేర్కొన్నారు.గత ప్రభుత్వం నిర్వహించిన ప్రతి ఉద్యోగ నియామకాలలో లీకులతో నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడితే,తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 15 నెలల కాలంలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మండలానికి ఇప్పటివరకు దాదాపు 500 ఇల్లు మంజూరు కాగా,రానున్న రోజుల్లో ఇంకొంత మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని నియోజక వర్గంలో ఇల్లు లేని పేదవాడు ఉండకూడదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు శ్రీనివాస్,ప్రసాద్,జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ గౌడ్,ఎంపీడీవో స్వరూప,ఇన్చార్జి తహసిల్దార్ కిరణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ శాఖల అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ఘన స్వాగతం పలుకుదాం

**- ఈనెల 31న అధిక సంఖ్యలో వరంగల్ కు రండి**

**- కార్యకర్తలకు ఎమ్మార్పీఎస్ నాయకుల పిలుపు**




**వెంకటాపురం,మే 28 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున కదలి రావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి,ములుగు జిల్లా ఇన్చార్జ్ దుడ్డు రామకృష్ణ మాదిగ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం ఎస్సీ మర్రిగూడెంలోని చర్చి ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల శివ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశ ముఖ్య అతిథులు దుడ్డు రామకృష్ణ మాదిగ,ఎంఎస్పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ,ములుగు జిల్లా అధ్యక్షులు పుల్లూరి కరుణాకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ..భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న గౌ.పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి వెంకటాపురం మండలంలోని ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్,దాని అనుబంధ సంఘాల శ్రేణులు పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని అన్నారు.అదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు.అనుబంధ సంఘాల నాయకులు,కవులు, కళాకారులు,విద్యార్థులు,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుద్దేటి చంటి మాదిగ,అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్మాదిగ,ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్సీనియర్నాయకులుయాసం వెంకటేష్, నవీను,వంశి, ఆనంద్,నాగార్జున,స్వామి,తరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆటో దొంగతనం కేసులో వ్యక్తిని అరెస్టు చేసి రిమాండుకు తరలించిన టౌన్ పోలీస్‌లు




**జగిత్యాల, మే 28,(ప్రజాజ్యోతి)**

జగిత్యాల కోర్టు ఆవరణ లో త్రి చక్ర వాహనాన్ని (ఆటో) ని దొంగిలిచిన వ్యక్తి ని అరెస్ట్ చేసి జైలు కు పంపిన జగిత్యాల టౌన్ పోలీస్ లు.మగ్గిడి కృష్ణ తండ్రి: పెద్ద గంగయ్య ,32 వయసు ,నివాసం: బుట్టాపూర్, దస్థురాబాద్ మండలం, నిర్మల్ జిల్లా ఫిర్యాదు మేరకు సీర్.నం. 340/2025 యూ /సెక్షన్ 303(2) బి న్ స్ అఫ్ జగిత్యాల టౌన్ పీస్ నేరస్థుడు: జిలకర ప్రసాద్ తండ్రి:శంకర్ 36 సం, మున్నురుకాపు కులం, ఆర్/ఓ గౌతమినగర్ నిజామాబాద్ టౌన్ జిల్లా. ప్రాపర్టీ లాస్ట్ : ఆటో బి.నం.రిజిస్ట్రేషన్ నెంబర్ %ూా-01-ూా%-0114 ప్రాపర్టీ రికవరీ : ఆటో బి.నం.రిజిస్ట్రేషన్ నెంబర్ %ూా-01-ూా%-0114.జగిత్యాల పట్టణంలో గల కోర్టు ఆవరణలో తేదీ 26-05-2025 రోజున ఆటోను బి.నం. రిజిస్ట్రేషన్ నెంబర్ %ూా-01-ూా%-0114 దొంగలించిన వ్యక్తి జీలకర్ర ప్రసాద్ అను అతన్ని 27-05-2025 మంగళవారం రోజున సాయంత్రం సమయంలో జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్లో ఎస్ఐ గీత తన సిబ్బంది తో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా అట్టి ఆటో ని దొంగతనం చేసిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో ఆటో బి.నం. రిజిస్ట్రేషన్ నెంబర్ %ూా-01-ూా%-0114 తో వస్తుండగా పట్టుకొని పంచుల సమక్షంలో విచారించి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి జైలుకు పంపించాము అని జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్. వేణుగోపాల్ తెలియజేశారు.

## మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**- యూట్యూబర్ చిలుక ప్రవీణ్ పై చర్య తీసుకోవాలి**

**కోరుట్ల,మే 28 ప్రజాజ్యోతి ప్రతినిధి**




మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని కోరుట్ల మైనార్టీ సోదరులు పేర్కొన్నారు. బుధవారం మహమ్మద్ ప్రవక్త పై యూట్యూబర్ చిలుక ప్రవీణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జామితే ఐలే హదీస్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్ సిద్దీఖీ మాట్లాడుతూ చిలుక ప్రవీణ్ యూ న్యూస్ ఆనే యూట్యూబ్ ఛానల్ నడుపుతూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఇస్లాం మరియు మొహమ్మద్ ప్రవక్త (సల్లెల్లా హు అలైవ్ స్లాం) పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రవక్త 14 వివాహాలు చేసుకున్నారని యూట్యూబ్లో తప్పుగా ప్రచారం చేస్తున్నాడని, 90 సంవత్సరాల వయసులో 25 సంవత్సరాల యువతిని వివాహం చేసుకున్నాడని అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఆరోపించారు. దీంతో ముస్లింలు మనోభావాలు దెబ్బతినే లాగా ఉన్నాయని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే లాగా ఉన్నాయిని ఆరోపించారు.దీనిపై ప్రవీణ్ ను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానల్ లను నియంత్రించాలని, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొని, కేసులు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జామితే ఐలే హదీస్ పట్టణ కమీటి సభ్యులు ఫారుక్, అలీం, మీర్జా బాబా, షకీల్, ఇర్ఫాన్, బాషు బాయ్, యూసుఫ్, న్యాయవాదులు మాజార్,ఫసీ ఉద్దీన్, మహమ్మద్ వకీల్,భారీ తదితరులు పాల్గొన్నారు.